పేదలకు సంక్షేమం.. సీఎం జగనన్న ధ్యేయం

- సీఎం జగన్ సంతకానికి నాలుగేళ్లు పూర్తి
- పాలకొల్లు, తూర్పుపాలెంలో వైఎస్సార్ శ్రేణుల సంబరాలు

పాలకొల్లు అర్బన్: పేదలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందాలంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కావాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ అన్నారు. సీఎం జగన్ సంతకానికి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా పాలకొల్లు వైసీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఆయన కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. దేశానికి ఆదర్శంగా నిలిచేలా వలంటీర్, సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసి అవినీతి లేకుండా నేరుగా పేదలకు సంక్షేమం అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో నాలుగేళ్ల కాలంలో సుమారు రూ.2వేల కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారన్నారు. ప్రజలకు నేరుగా సంక్షేమాన్ని అందించడం చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు కుట్ర పన్నుతున్నాయన్నారు. 2024లో తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రి చేయడానికి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు సైనికుల్లా పనిచేయాలని కోరారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనంద ప్రకాష్ మాట్లాడుతూ ఎన్నికల మానిఫెస్టోలో


పాలకొల్లులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్, ఆనందప్రకాష్, నాగబాబు, యడ్ల తాతాజీ

98శాతం హామీలు పూర్తి చేసిన సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచారన్నారు. జెడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ పరిశీలకుడు గుణ్ణం నాగబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పార్టీ పట్టణ, మండల కన్వీనర్లు చందక సత్తిబాబు, ఎం మైఖేల్‌రాజు, పట్టణ యూత్ అధ్యక్షుడు మానుకొండ శ్రీనుబాబు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖండవల్లి వాసు, మండల సచివాలయ కన్వీనర్ పార్శి వెంకటరత్నం, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు పోకల వెంకటేశ్వరరావు (వెంకన్న), ఆలయాల చైర్మన్లు కోరాడ శ్రీనివాస్, గాదె వెంకన్న, జోగి వెంకటేశ్వరరావు, నంబూరు గంగా పవన్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చినిమిల్లి గణపతిరావు, చెన్ను విజయ్, పార్టీ నాయకులు యడ్ల సత్యనారాయణ, పీటర్‌సన్ చిన్ని, శీలం సూరిబాబు, రామాంజుల పెదమధు, మోర్త గిరీష్, పెచ్చెట్టి కృష్ణాజీ, బండి రమేష్, మద్దా చంద్రకళ, కుడుపూడి నాగలక్ష్మి, పైలా రాజశ్రీ, వరలక్ష్మి, పెచ్చెట్టి లక్ష్మీ విమల, లోపింటి చిరంజీవి, తలుపుల భుజంగరావు, నీలంశెట్టి సత్యప్రసాద్, కెల్లా పెద్దిరాజు, కెల్లా దుర్గారావు పాల్గొన్నారు.

ప్రతి పేదవానికి అత్యధికంగా లబ్ధి

పెనుగొండ: ప్రజలను మభ్య పెట్టేందుకు చంద్రబాబు మరోసారి మేనిఫెస్టో పేరుతో హామీలిస్తూ


తూర్పుపాలెంలో నాలుగేళ్ల పాలనపై మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

మోసం చేసేందుకు సిద్ధమవుతున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. జగనన్న తొలి సంతకం నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా తూర్పుపాలెంలో ఆయన కేక్ కట్ చేసారు. సీఎం జగన్ సంక్షేమ పథకాలపై తీవ్ర విమర్శలు చేసిన టీడీపీ నాయకులు, నేడు నవరత్న పథకాలకే పేర్లు మార్చి ప్రజలకు హామీ ఇస్తున్నారన్నారు. ప్రతి పేదవానికి అత్యధికంగా లబ్ధి చేకూరే విధంగా సీఎం జగన్ సంక్షేమ పథకాలు అమలు చేసారన్నారు. ఎన్నికల్లో ఇవ్వని హామీలను సైతం అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. కులం, మతం, పార్టీ చూడకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. పార్టీ అభ్యున్నతికి, రాష్ట్ర అభివృద్ధికి సీఎం జగన్ ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. సీఎం జగన్ ప్రవేశ పెట్టి వలంటీరు వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ, ఆర్బీకేలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. 2024లోనూ వైఎస్సార్ సీపీ విజయం సాధించబోతుందన్నారు. ఆచంట నియోజవర్గం నుంచి మరోసారి మంత్రి కాబోతున్నామంటూ కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో పెనుగొండ ఏఎంసీ చైర్మన్ వెలగల వెంకట రమణ (మిస్సీ), ఎంపీపీలు పూతినీడి వెంకటేశ్వరరావు (పెద్ద), కేఎస్‌వీ నారాయణ రెడ్డి (వాసు), సుమంగళి, జెడ్పీటీసీలు గుంటూరి పెద్దిరాజు, కర్రి గౌరీ సుభాషిణీ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



సీఐటీయూ ఆవిర్భావ వేడుకలో పాల్గొన్న నాయకులు

నరసాపురం: సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని సంఘం నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏఎంసీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ముచ్చర్ల త్రిమూర్తులు, పొన్నాడ రాము మాట్లాడుతూ 1970లో కేరళలో సీఐటీయూ సంఘం ఏర్పడిందని, కార్మికుల హక్కుల సాధనకు సంఘం అలుపెరుగని పోరాటాలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కుక్కల నాగేశ్వరరావు, మల్లుల చక్రవర్తి పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత


వరప్రసాద్‌కు సీఎం సహాయ నిధి చెక్కు అందిస్తున్న జెడ్పీటీసీ బాపూజీ, నాయకులు

మొగల్తూరు: సీఎం సహాయ నిధి చెక్కును సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ కోరారు. పేరుపాలెం సౌత్ గ్రామంలోని ముచ్చర్లవారిమెరకకు చెందిన ముచ్చర్ల వరప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు సహకారంతో ఆయనకు సీఎం సహాయ నిధి నుంచి రూ.8 లక్షలు మంజూరయ్యాయి. మంగళవారం ఆ చెక్కును జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజి వరప్రసాద్‌కు అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తిరుమాని నర్సింహమూర్తి, పార్టీ నాయకులు కర్రి ఏసుబాబు, పోతుల రమేష్, ముచ్చర్ల వెంకటరత్నం నాయుడు, పాలా రాంబాబు, కారాని వెంకటేశ్వర్లు, కారుమించి కృపాల్, పొన్నమండ రాంబాబు, కొప్పాడ నాగరాజు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం


స్వామివారికి శాంతి కల్యాణం నిర్వహించిన అర్చకులు, భక్తులు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక చిన్న కూరగాయల మార్కెట్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయం మొదటి వార్షికోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. మంగళవారం డాక్టర్ గుణ్ణం నారాయణరావు, డాక్టర్ సుజయశ్రీ దంపతులతో స్వామివారికి అభిషేకం, శాంతి కల్యాణం నిర్వహించారు. అనంతరం స్వామివారికి, అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ట్రస్ట్‌బోర్డు సభ్యులు, కార్యనిర్వహణాధికారి పాల్గొన్నారు.

రవాణా శాఖ కార్యాలయం మార్పు

పాలకొల్లు అర్బన్: రవాణా శాఖ కార్యాలయాన్ని పూలపల్లి బైపాస్‌రోడ్డులోని పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న భవనంలోకి మార్చినట్లు రవాణాశాఖాధికారి బి వెంకటేశ్వరరావు తెలిపారు. గతంలో పాలకొల్లు - నరసాపురం రోడ్డులోగల అయ్యప్పస్వామి గుడి సమీపంలో ఈ కార్యాలయం ఉండేదన్నారు. పాలకొల్లు, నరసాపురం, ఆచంట మండలాలకు సంబంధించిన వినియోగదారులు ఈ మార్పును గమనించాలన్నారు.

నేడు లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణం

యలమంచిలి: కొంతేరులోని కుంతీనరసింహ స్వామి వార్షిక కల్యాణోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు పూలపల్లి వేణునాథ్ ఆధ్వర్యంలో ఈ కల్యాణోత్సవాలు నిర్వహిస్తారు. మంగళవారం అర్చకులు పాలమూరు మాధవాచార్యులు అంకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారిని బుధవారం ఉదయం పెళ్లి కుమారునిగా ముస్తాబు చేసి రాత్రి కల్యాణం నిర్వహిస్తామని మాధవాచార్యులు చెప్పారు.

బాలికా విద్యపై ప్రచారం

టి.నరసాపురం : బాలికా విద్యను ప్రోత్సహించడం ద్వారా సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎం.లక్ష్మి అన్నారు. టి.నరసాపురంలో ఆడపిల్లలను రక్షించు, ఆడపిల్లలను చదివించు నినాదంతో బాలికా విద్యపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సదస్సులో లక్ష్మి మాట్లాడుతూ లింగ వివక్షత, అసమానతలు వంటివి రూపుమాపాలంటే బాలికా విద్యను ప్రోత్సహించడం ఒక్కటే మార్గమన్నారు. బాలికలకు పౌష్టికాహారం అందించాలని, బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని తెలిపారు.

రాష్ట్రంలో జగన్ మార్కు పాలన

నరసాపురం: ఈ నాలుగేళ్లలో రాష్ట్రంలో జగన్ మార్కు సంక్షేమ పాలనను ప్రజలు అభినందిస్తున్నారని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణస్వకారం చేసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం ముదునూరి మాట్లాడుతూ దేశం మొత్తం మన రాష్ట్రం వైపు చూసేలా ముఖ్యమంత్రి జగన్ పాలన సాగిస్తున్నారని చెప్పారు. ఈ నాలుగేళ్ల కాలంలో జగన్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంలో భాగమైనందుకు సంతోషంగా ఉందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ పథకాలు అమలుచేస్తూ రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు పాటుపడుతున్నారని పేర్కొన్నారు.

నరసాపురంలో దీర్ఘకాల ప్రాజెక్టులకు మోక్షం..

వశిష్ట వంతెన, బియ్యపుతిప్ప ఫిషింగ్ హార్బర్ వంటి దీర్ఘకాల ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి మోక్షం


ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాదరాజు

చూపారని ముదునూరి గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఈ నాలుగేళ్లలో ఇది పెద్ద పురోగతి సాధించామన్నారు. ఎన్నో ఏళ్లుగా కలగా ఉన్న ప్రాజెక్టులకు స్వయంగా ముఖ్యమంత్రిని తీసుకొచ్చి శంకుస్థాపనలు చేశామన్నారు. బస్టాండ్ ఆధునీకరణ, 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టామన్నారు. దేశంలో మూడవదిగా ఏర్పాటు కాబోతున్న ఆక్వా యూనివర్సిటీ జిల్లాకే తలమానికం కానుందని చెప్పారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ, స్పెషల్ డ్రికింగ్ ప్రాజెక్టుల పనులు ప్రారంభించామన్నారు. జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రజలు చూడాలని కోరుకుంటున్నారని చెప్పారు. ఈ నాలుగేళ్ల పాలన తనకు సంతృప్తి ఇచ్చిందని ముదునూరి చెప్పారు.

దర్శకరత్న దాసరికి ఘన నివాళి

పాలకొల్లు సెంట్రల్: పట్టణ కీర్తిని ప్రపంచం నలుమూలలా వ్యాపింపజేసిన సినీ దిగ్గజం దర్శకరత్న డా. దాసరి నారాయణరావు అని పట్టణ నటీనట సంక్షేమ సంఘం అధ్యక్షుడు వంగా నరసింహారావు కొనియాడారు. మంగళవారం స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్ద దాసరి నారాయణరావు 6వ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసరి అభిమానులు మాట్లాడుతూ నాటకరంగం నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభమైన దాసరి సినీరంగంలో సుస్థిర స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. పట్టణంలో మహిళా కళాశాలకు భూమి విరాళంగా ఇచ్చి విద్యాదాతగా కీర్తిని పొందారన్నారు. ఈ కార్యక్రమంలో బోనం మునసబు, మేడికొండ శ్రీనివాసరావు. యర్రంశెట్టి వెంకటరత్నం, వితాకుల వెంకటరమణ, చవ్వాకుల నరేష్ పాల్గొన్నారు.

డీఎన్నార్ కళాశాలలో..

స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో దాసరి నారాయణరావు వర్ధంతి


దాసరి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న అభిమానులు

సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శోభారాణి మాట్లాడుతూ మహిళ పట్ల దాసరికి ఉన్న గౌరవం, అభిమానం ఏపాటిదో కళాశాల వ్యవస్థాపనకు చేసిన ఆయన కృషి నిదర్శనమని అన్నారు. డీఎన్నార్ డిగ్రీ కళాశాల నాక్ గుర్తింపుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జాన్‌రాజ్, విద్యార్థినులు పాల్గొన్నారు.

డ్రెయిన్లలోని పూడిక తొలగించాలి

నరసాపురం: పట్టణంలోని అన్ని ప్రధాన డ్రెయిన్లను శుభ్రం చేయాలని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు సూచించారు. పట్టణంలోని మెయిన్‌రోడ్డులో డ్రెయినేజీలో పూడిక తీత పనులను మంగళవారం ముదునూరి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ డ్రెయిన్ నుంచి బయటకు తీసిన వ్యర్థాన్ని వెంటనే అక్కడి నుంచి తొలగించాలని పారిశుధ్య సిబ్బందికి సూచించారు. వర్షాలు కురిసేలోపు డ్రెయిన్ల పూడికతీత పనులు పూర్తి చేయాలని చెప్పారు. గతంలో డ్రెయిన్ల పూడికతీత పనులు వేసవి అనంతరం మొదలు పెట్టడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురయ్యేవని పేర్కొన్నారు. డ్రెయిన్లను తరచూ శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌ప


పట్టణంలో డ్రెయినేజీ పూడికతీత పనులు పరిశీలిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

ర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు వైకేఎస్, బర్రి జయరాజు, గోరుసత్తిబాబు, ద్వారా ప్రసాద్, కావలి నాని, సఖినేటిపల్లి సురేష్, సోమరాజు భరత్ పాల్గొన్నారు.

మహానాడులో బూటకపు వాగ్దానాలు

పెనుమంట్ర : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను నాలుగేళ్లుగా విమర్శిస్తూ వస్తున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవే పథకాలను కాపీ కొడుతూ మహానాడులో బూటకపు వాగ్దానాలు చేయడం విడ్డూరంగా ఉందని పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి (వాసు) విమర్శించారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదలచేస్తూ అమ్మ ఒడి పథకాన్ని విమర్శించిన చంద్రబాబు మళ్లీ కల్లబొల్లి మాటలతో రైతులను, డ్వాక్రా మహిళలను మోసం చేయడానికి వస్తున్నాడని ఆయన ఎద్దేవా చేసారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అంటూ మోసంచేసే ప్రయత్నం చేస్తున్నాడని ఆయన విమర్శించారు. రైతులకు, మహిళలకు రుణ మాఫీ చేస్తానని గద్దెనెక్కిన చంద్రబాబు వారిని మరింత రుణబాధల్లోకి నెట్టేసి ఘోరంగా మోసం చేసాడని అన్నారు. ఆయన వాగ్దానాలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని, మళ్లీ జగన్‌కే పట్టం కట్టేందుకు మహిళలు ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు.

మాయమాటలతో జనం ముందుకు చంద్రబాబు

పెనుమంట్ర : అబద్ధపు హామీలతో గద్దెనెక్కి 5 ఏళ్లు రాష్ట్ర ప్రజలను మోసంచేసిన చంద్రబాబు మరోసారి మాయమాటలతో జనం ముందుకు వస్తున్నారని పెనుమంట్ర జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీసుభాషిని మంగళవారం విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకే టీడీపీని రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో 23 సీట్లకు పరిమితం చేసారని, మళ్లీ మాయమాటలతో కాపీ మేనిఫెస్టోతో ఆయన వస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాష్ట్ర ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేసారు.

మహిళలకు కుట్టు శిక్షణ శిబిరం

పాలకొల్లు అర్బన్: శివదేవునిచిక్కాలలో శ్రీ రాఘవేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇవ్వనున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు నిమ్మల అనంత రామారావు తెలిపారు. ట్రస్ట్ భవనంలో రెండు నెలల పాటు 18 ఏళ్లు నిండి 50 ఏళ్ల లోపు వయస్సున్న మహిళలకు ఈ శిక్షణ ఇస్తామన్నారు. స్కిల్ డవలప్‌మెంట్ ఆఫ్ ఇండియా నుంచి ప్రత్యేక ట్రైనీ ద్వారా శిక్షణ ఇచ్చి విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన మహిళలకు టేబుల్, మోటార్‌తో పాటు ఉచితంగా కుట్టు మిషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. జూన్ మొదటివారంలో ఈ శిక్షణ శిబిరం ప్రారంభిస్తామన్నారు. ఆసక్తి ఉన్న మహిళలు శివప్రసాద్, సెల్ : 7207575616 సంప్రదించాలన్నారు..

హైస్కూలు ప్లస్ స్కూల్లో ప్రవేశాలకు విస్తృత ప్రచారం

పోడూరు: జిన్నూరు ఏఎస్ఆర్ ఇంటర్ ప్లస్ స్కూల్లో ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కోసం మంగళవారం కళాశాల అధ్యాపకులు, హైస్కూలు ఉపాధ్యాయులు గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని జెడ్పీ హైస్కూలును గతేడాది నుంచి బాలికల ఇంటర్ ప్లస్ స్కూల్‌గా అప్‌గ్రేడ్ చేశారు. 10వ తరగతి పూర్తి చేసిన బాలికలు ఇంటర్ చదవడానికి దూర ప్రాంతాలకు వెళ్లనవసరం లేకుండా గ్రామంలోనే హైస్కూల్ ప్లస్ స్కూల్లో ఇంటర్ విద్యను పూర్తి చేయవచ్చని అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. తమ కళాశాల్లో ఇంగ్లీషు మీడియంలో ఎంపీసీ, బైపీసీ కోర్సులు, నిపుణులైన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని వివరించారు. ప్రభుత్వ కళాశాల కావడంతో నామమాత్ర ఫీజులతో పేద, సామాన్య వర్గాలకు చెందిన విద్యార్థులు ఇంటర్ పూర్తి చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూలు హెచ్ఎం టి.బి.పద్మినికుమారి, అధ్యాపకులు జి.వరలక్ష్మి, ఎంవీ సత్యనారాయణ, కె.వెంకటనారాయణ, వి.లక్ష్మణుడు, పి.సూర్యనారాయణరెడ్డి, జి.మధుసూదనరావు,


జిన్నూరు పెదపేటలో ప్రచారం నిర్వహిస్తున్న హైస్కూల్ ప్లస్ స్కూలు అధ్యాపకులు

పితాని శ్రీను, కేబీవీజే సత్యనారాయణ, కె.విజయరత్నం, బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కాలేజీలను ప్రోత్సహించండి

మొగల్తూరు: తమ పిల్లలను ప్రభుత్వ కాలేజీలో చేర్పించి సహకరించాలని మహిళా జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ జీవీ నర్సింహ మూర్తి కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ మండలంలోని కేపీపాలెం, ముత్యాలపల్లి గ్రామాలకు రెండు జూనియర్ కాలజీలను కేటాయించారు. కేపీపాలెం మహిళా జూని


తూర్పుతాళ్ళులో విద్యార్థిని నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్న అధ్యాపకులు

యర్ కాలేజీలో ఈఏడాది విద్యా సంవత్సరం నుంచి క్లాసులు ప్రారంభించబోతున్నారు. దీనిలో భాగంగా ఈ ఏడాది పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినులు గుర్తించి వారిని బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో చేర్పించేలా అధ్యాపకులు కృషి చేస్తున్నారు. మంగళవారం కాలేజీ ప్రిన్సిపాల్ జీవీ నరసింహమూర్తి, అధ్యాపకులు సీహెచ్ కృష్ణమోహన్, కేవీ మంగతాయారు, పి జితేంద్ర కుమార్, కె కళాకార్ రాజులు తూర్పుతాళ్ళు, పెదమైనివానిలంకలో పర్యటించి విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.

ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ


కొడమంచిలిలో ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకుంటున్న సీతారామ్

పెనుగొండ: ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరిస్తామని ఆచంట సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ అన్నారు. కొడమంచిలిలో గ్రామీణ సరోవర్ పథకంలో భాగంగా చేపట్టిన మంచినీటి తవ్వకం పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. వ్యవసాయ కూలీలు అందరూ ఉపాధి హామీ పథకంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోటి శశి, పుచ్చకాయల నాగార్జున, కుసుమే నారాయణ మూర్తి, మన్నే సుబ్బారావు పాల్గొన్నారు.

నేడు కౌన్సిల్ సమావేశం

నరసాపురం: మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ చెప్పారు. అజండాలోని అంశాలతో పాటుగా వార్డుల్లో నెలకొన్న సమస్యలపై చర్చిస్తామని చెప్పారు. సభ్యులు విధిగా హాజరు కావాలని కోరారు.

రోగులకు వైద్య సేవలు


శివదేవునిచిక్కాల శివారు జొన్నలగరువులో వైద్య సేవలందిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీ మేడిది స్వర్ణ అన్నారు. పాలకొల్లు మండలం శివదేవునిచిక్కాల పంచాయతీ శివారు జొన్నలగరువులో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంపీటీసీ స్వర్ణ పరిశీలించారు. మెడికల్ ఆఫీసర్ డా.టి సత్య సౌజన్య రోగులను పరీక్షించి మందులు అందజేశారు. దీర్ఘకాలిక రోగులు, గర్భిణులు, సుగర్, బీపీ, ఇతర వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య విస్తరణాధికారి కె ప్రభాకర్, సూపర్‌వైజర్ వై నారాయణమూర్తి, ఎంఎల్‌హెచ్‌పీ పి సుజిత, ఏఎన్ఎం కె సుశీల, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిబిరం

నరసాపురం: నరసాపురం గ్రేడ్-1 శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన ఉచిత శిక్షణ శిబిరం 23వ రోజుకు చేరుకుంది. ప్రతిరోజూ శిబిరంలో చేరుతున్న విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని లైబ్రేరియన్ కేజేఎల్ఎల్ కుమారి చెప్పారు. మంగళవారం కె.నాయుడు కంప్యూటర్ బేసిక్ నాలెడ్జ్‌ను వివరించారు. ఉపాధ్యాయుడు సీహెచ్ శ్రీనివాస్ ఇంగ్లీష్ గ్రామర్‌పై తర్ఫీదు ఇచ్చారు. విక్టర్‌బాబు డ్యాన్స్ క్లాసులు నిర్వహించారు. చెస్, డ్రాయింగ్, నీతికథలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.

రోడ్డు ప్రమాదంలో మోటార్‌సైక్లిస్ట్‌కు తీవ్ర గాయాలు

పెనుమంట్ర : స్థానిక హైస్కూల్ సెంటర్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటార్‌సైక్లిస్ట్‌కు తీవ్ర గాయాలయ్యాయి. బ్రాహ్మణచెరువుకు చెందిన పెచ్చెట్టి గోపి తన మోటార్‌సైకిల్‌పై పెనుమంట్ర నుంచి బ్రాహ్మణచెరువు వస్తుండగా ఎదురుగా వస్తున్న చిన్నకారును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారు ముందుభాగం స్వల్పంగా దెబ్బతినగా మోటార్‌సైకిల్ రెండుగా విడిపోయింది. గాయపడిన గోపీ స్థానికంగా ఉన్న ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఏలూరుకు చెందిన కారు డ్రైవర్ చింతా దుర్గారావు ఆచంట వచ్చి తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం


యలమంచిలి మండలం మేడపాడులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ రావూరి వెంకటరమణ తదితరులు

యలమంచిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎంపీపీ రావూరి వెంకటరమణబుజ్జి అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా మేడపాడు గ్రామంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం భారీగా మందుగుండు సామగ్రి కాల్చి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కేక్ కట్ చేసిన ఎంపీపీ వెంకటరమణ మాట్లాడుతూ గడచిన నాలుగేళ్లలో నవరత్నాలతోపాటు మరిన్ని పథకాలతో రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపి వారి ముఖంపై నవ్వులు పూయించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీల కుయుక్తులను వమ్ముచేసి జగనన్నను మరొకసారి ముఖ్యమంత్రిని చేయవలసిన గురుతర బాధ్యత మనందరిపై ఉందన్నారు. వైఎస్సార్ సీపీ మేడపాడు గ్రామ కమిటీ అధ్యక్షుడు, స్థానిక సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గుర్రాల వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు సర్పంచ్‌లు గంటా శాంతకుమారి, కామిశెట్టి సాయిబాబా, పాలంకి శ్రీనివాసరావు, కవురు గోపి, గటిగంటి మహేష్ మేడపాడు ఎంపీటీసీ సభ్యురాలు దేగల సూర్యప్రభ యలమంచిలి సొసైటీ త్రిసభ్య కమిటి చైర్మన్ చివటపు నాగేశ్వరరావు నాయకులు రావూరి వెంకట కోటి మురళీకృష్ణ, గంధం సత్యకీర్తి, దేగల వెంకటేశ్వరరావు, నిమ్మకాయల రామకృష్ణ, తోట రామకృష్ణ, అడబాల రామ్మోహనరావు, ముద్దల శ్రీనివాస్, కుక్కల సుబ్బారావు, కుక్కల సూరయ్య, కుక్కల ఆంజనేయులు, కుక్కల కన్నమదాసు, కుక్కల బాలచంద్రన్ వర్ధనపు చిన్న, వలవల బాలాజీ, గాది వరదయ్య, బాలం అంజిబాబు, గంధం శ్రీనివాస్ పాల్గొన్నారు.

టెండరు - కమ్ - బహిరంగ వేలం ప్రకటన

ప॥గో॥జిల్లా, పాలకొల్లు పట్టణంలో వేంచేసియున్న **శ్రీఅష్టభుజలక్ష్మీ నారాయణ స్వామి** వారి దేవస్థానంనకు పాలకొల్లు పశ్చిమం పిసెశెట్టివారి వీధిలో గల షాపింగ్ కాంప్లెక్స్ నందు గల షాప్స నెం.5,12 మరియు ఆర్.సి.సి.రూమ్‌లకు 3సం॥ రాలకు లైసెన్స్ హక్కు పొందుటకు ది.8-6-2023 గురువారం మధ్యాహ్నంగం.3-00లకు సదరు దేవస్థానము వద్ద దేవదాయ శాఖ అధికారుల సమక్షములో టెండరు - కమ్ - బహిరంగ పాట నిర్వహించబడును. కావున ఆసక్తి గలవారు పాటలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాము.

పాలకొల్లు, ది.28-05-2023 — పి.టి.గోవిందరావు, మేనేజరు

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

నరసాపురం డివిజన్
9010223729 (ఆచంట)
9010201609 (నరసాపురం)
9505507552 (పాలకొల్లు)

Office mail : tpgadvt@gmail.com